# నా రాజకీయ జీవిత కథను నేనే రాసుకున్నా

## పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

డైరెక్టర్ రామానుజం చెప్పిన పాత్ర నా నిజ జీవితానికి దగ్గరగా ఉంది

అందుకే సినిమా తీసేందుకు ఒప్పుకున్నా

ఈ చిత్రానికి మూల కారకుడు

డైరెక్టర్ రామానుజం

నా జీవితంలో జరిగిన విషయాలనే

మూవీ లో చూపించునున్నాం

ఈ సినిమా కార్యాలయమే ఇక మీద నా అడ్డా




**సంగారెడ్డి, మార్చి 31 ( సిరి న్యూస్ )**

మాస్ లీడర్ జగ్గారెడ్డి సినిమా ఆఫీస్ లాంఛనంగా ప్రారంభించారు. ఆయన కుమార్తె జయలక్ష్మీ రెడ్డి,భరత్ సాయిరెడ్డి. ఉగాది పర్వది నాన ప్రారంభమైన ఈ సినిమా ఆఫీస్ లో జరిగిన పూజలో పాల్గొన్నారు జగ్గారెడ్డి. విద్యార్థి నాయకుడి గా ప్రయాణం మొదలు పెట్టి అంచెలంచెలుగా రాష్ట్రనాయకుడిగా ఎదిగిన జగ్గారెడ్డి రాజకీయాల్లో అందరికీ ఆదర్శం.ఆయనసినిమా రంగంలోఅడుగుపెడుతన్న కథలో టైటిల్ రోల్ పోషిస్తున్నాడు. జగ్గారెడ్డి పేరుతో నిర్మాణం కానున్న ఈ మూవీ ప్రీపొడక్షన్ పనులు శరవేగంగా నడుస్తున్నాయి. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ దర్శకుడు రామానుజం చూపించిన జగ్గారెడ్డి వార్ ఆఫ్ లవ్ పోస్టర్‌కి మొదట ఆకర్షితుడునయ్యాను. ఆతర్వాత ఆయన చెప్పిన కథ నాకు నచ్చింది.అందులో నా పాత్ర నాదే. ఎవరో రాసిన మాటలు పాత్రలు గా నేను ఉండను. అంతా ఒరిజినల్, మీకు తెలిసిన జెగ్గారెడ్డిని తెరమీద చూస్తారు. విద్యార్థి నాయకుడిగా మొదలైన నా ప్రయాణం రాష్ట్ర నాయకుడి వరకూ వచ్చిందంటే అందులో చాలా మలుపులున్నాయి. కుట్రలు, కుతంత్రాలు, హాత్యా ప్రయత్నాలు దాటుకోని ఇంతవరకూ చేరిన నా ప్రయాణం ఈ కథలో కనపడుతుంది. సినిమా ఇండస్ట్రీ లో కూడా నాప్రయాణం మొదలైంది. దీనికి అడ్డా గా ఈ ఆఫీస్ ఉంటుంది. ఇది జగ్గారెడ్డి అడ్డా అనుకోండి.. అన్నారు. దర్శకుడు వడ్డి రామానుజం మాట్లాడుతూనాకు అవకాశం ఇచ్చిన జగ్గారెడ్డి కి మంచి సినిమా ఇచ్చి రుణం తీర్చుకుంటాను.సంగారెడ్డి కి వెళ్లి జగ్గారెడ్డి గారి గురించి తెలుసుకున్నాను. ఇందులో జగ్గారెడ్డి పాత్ర తో పాటు మంచి ప్రేమకథకూడా ఉంటుంది. జగ్గారెడ్డి పాత్ర అద్దం లా ఉంటుంది. కానీ దాన్ని పగుల కొడితే అది ఒక ఆయుధం అవుతుంది అదేఆయన పాత్ర అన్నారు. జగ్గారెడ్డి ఎంత మాస్ లీడరో అందరికీ తెలుసు.ఆయన జీవితంలోని ముఖ్య సంఘటనలు ఈ సినిమాలో కనిపిస్తాయన్నారు. త్వరలోనే ఈ సినిమా ప్రారంభమవుతుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు నడుస్తున్నాయి. అన్నారు.నిర్మాత జయలక్ష్మీ రెడ్డి



మాట్లాడుతూ మానాన్నజగ్గారెడ్డి జీవితంలోకొన్నిసంఘటనలు విన్నాను. వాటిని తెరమీద చూడబోతున్నాం అనే ఆలోచనే నన్ను ఎగ్జైట్ చేస్తుందన్నారు. సినిమా కూడా అందరికీ నచ్చే విధంగా ఉంటుందన్నారు.త్వరలోనే టెక్నీషన్స్ , మిగతా నటీ నటుల వివరాలు త్వరలోనే ప్రకటిస్తామన్నారు.

# వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

**సదాశివపేట. మార్చి 31. (సిరి న్యూస్)**

స్థానిక బసవేశ్వర మందిరంలో వీరశైవ లింగాయత్ సమాజం వారి ఆధ్వర్యంలో అల్లమా ప్రభు జయంతి, ఉగాది వేడుకలు వేడుకలు నిర్వహించారు , అధ్యక్షులు గంధిగా రాజు మాట్లాడుతూ అల్లమా ప్రభు మహా శివ భక్తుడని కొనియాడారు, అందరికీ ఈ నూతన తెలుగు సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండాలని, అందరికీ మంచి జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సిద్దికేర్ వినోద్, కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్ అడ్వకేట్, సమాజ సభ్యులు రాచప్ప, రమేష్, రవి, సురేష్ , శేఖర్, శేఖర్, సతీష్, రవణప్ప, సోమశేఖర్, షాబాద్‌వీరన్న,విశ్వనాథ్,ప్రవీణ్,లోకేష్ ,మల్లేశం ,వీరు, వైద్యనాథ్,నర్సింలు,నాగు,మహిళా సభ్యులు అన్న పూర్ణ, కవిత, అన్నపూర్ణ,శశికళ,శిరీష, పల్లవి ,సంధ్యా,రమా ,స్వాతి, సావిత్రి, నర్మదా, శిరీష ,పల్లవి, లలిత సమాజ సభ్యులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**చౌటకూర్, మార్చి 31 సిరి న్యూస్**



పవిత్ర రంజాన్ పండుగను చౌటకూర్ మండలంలోని పలు గ్రామాలలో సోమవారం ముస్లిం సోదరులు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు ముస్లిం సోదరులు స్థానిక ఈద్గాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఒకరి నీ ఒకరు ఆలింగణం చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుతున్నారు

# బిఆర్ఎస్ నాయకుడి హత్య.

**నారాయణఖేడ్ మార్చి 31 (సిరి న్యూస్)**



కల్హేర్ మండల కేంద్రం కొత్తచెరువు తండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు హరిసింగ్‌ను ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు హత్య చేశారు. హరిసింగ్ బిఆర్ఎస్ పార్టీ కోసం చాలా కష్టపడ్డాడని, రాజకీయకక్షతోనే అతన్ని హత్య చేశారని నారాయణ ఖేడ్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. హరిసింగ్ హత్యకు కారణమైన వారిని గుర్తించి కఠినశిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని ఆయన అన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న చిట్టిబాబు

**అందోల్, మార్చి 31 సిరి న్యూస్ః**



రంజాన్‌పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు రంజాన్ శుభాకాంక్షలుతెలిపారు. ఈసందదర్భంగా ఆయన మాట్లాడుతూ నావార్డులో ముస్లింలు అన్నదమ్ముల్లా నన్ను ఆదరిస్తారన్నారు. ఆత్మ కమిటీ మెంబర్‌గా నియామకమైన ఖలీద్‌ను సన్మానించారు. అందోల్ జోగిపేట ముస్లిం సోదరులలో ఇండ్లు లేని వారికి ఇండ్లు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చోటు ఖాన్, కాలేదు, శైలాని, సోహెల్,అక్బర్, ఖాజా బాయ్,తదితరులు పాల్గొన్నారు.